క్లుప్తంగా

ఈ-కేవైసీకి రైతులు సహకరించాలి

తుగ్గలి : సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టిన ఈ-కేవైసీకి రైతులు సహకరించాలని మారెళ్ల అశోక వ్యవసాయ పరపతి సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ అశోక్‌కుమార్ కోరారు. గురువారం ఆయన సహకారం సంఘం సీఈవో మనోహరనాయుడుతో కలిసి మాట్లాడారు..ఈ-కేవైసీ చేయించుకోవడం వల్ల ప్రభుత్వాలు అందించే రాయితీలు రైతులు పొందవచ్చన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి కేంద్రం తోడ్పాటునిస్తోందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కొత్త సహకార సంఘాల ఏర్పాటు చేయనుందని చెప్పారు. ప్రభుత్వ రాయితీలు పొందేందుకు రైతులంతా ఈ-కేవైసీ చేయించుకోవాలని కోరారు.

రైతులను మోసం చేస్తే చర్యలు



ఆస్పరిలో పత్తి కాటాను పరిశీలిస్తున్న ఎస్‌ఐ పరమేశ్వర్ కుమార్

ఆస్పరి: తూనికలు,కొలతల్లో రైతులను ఎవరైనా మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని కర్నూలు తూనికలు, కొలతల శాఖ ఎస్‌ఐ పరమేశ్వర్ కుమార్ హెచ్చరించారు. గురువారం ఆస్పరిలో రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్న రెండు దుకాణాలపై దాడి చేసి పత్తి తూకాలను పరిశీలించారు. తూకాల్లో తేడాలు రావడంతో రెండు షాపుల యజమానులకు రూ.20వేల చొప్పున జరిమానా విధించారు. తూనికల్లో తేడాలు వస్తున్నాయని తమకు ఫిర్యాదు రావడంతో తనిఖీ చేశామని చెప్పారు. రెండోసారి ఇదే తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

రేపటి నుంచి ఆస్పరిలో ఆధార్ క్యాంప్

ఆస్పరి: స్థానిక సచివాలయం-1లో ఈనెల 27,28వ తేదీల్లో ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గీతావాణి గురువారం తెలిపారు. ఆధార్ కార్డుల్లో తప్పులుంటే సరి చేసుకోవచ్చన్నారు. ప్రజలు, విద్యార్థులు ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా కాశింతాత ఉరుసు



షంషీర్‌ను ఊరేగిస్తున్న దృశ్యం

మద్దికెర : మండలంలోని బసినేపల్లి గ్రామంలో వెలసిన కాశింతాత ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం కాశింతాత దర్గా నుంచి ఉదయం పూలతో అలంకరించిన స్వామి వారి షంషీర్‌ను గ్రామ వీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం దర్గాలో భక్తులు చదివింపులు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి సమాధిని దర్శించుకొని స్వామి వారికి చదివింపులు చదివించారు.

29 నుంచి ఎమ్మిగనూరులో సీపీఎం జిల్లా మహా సభలు

పత్తికొండ(తుగ్గలి) : ఈ నెల 29, 30వ తేదీల్లో ఎమ్మిగనూరులో సీపీఎం మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి చక్రాల్ల వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మహాసభలకు సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక ఈశ్వరరెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 29న ఉదయం 10గంటలకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్ హాజరవుతారని చెప్పారు. మహా సభలకు కర్షక, కార్మిక, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు రంగారెడ్డి, సురేంద్ర, గోపాల్, దస్తగిరి, అనుబంధ సంఘాలు నాయకులు రామాంజనేయులు, రంగన్న, జయసింహ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేవనకొండ: ఈనెల 29, 30వ తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే సీపీఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, కమిటీ సభ్యులు అశోక్, అస్లాంబాషా కోరారు. గురువారం మండలంలోని కోటకొండ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు.

హొళగుంద: ఈ నెల 29, 30 తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే సీపీఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం ఆలూరు ప్రాంతీయ పార్టీ కమిటీ కార్యదర్శి హనుమంతు కోరారు. గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి మహాసభలకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. సీపీఎం డివిజన్ కమిటీ సభ్యులు వెంకటేష్, సీఐటీయూ మండల కారదర్శి నాగరాజు, రైతు సంఘం నాయకులు రవికుమార్, పంపాపతి పాల్గొన్నారు.

తుగ్గలి : ఈనెల 29, 30వ తేదీల్లో ఎమ్మిగనూరులో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీరాములు కోరారు. గురువారం తుగ్గలిలో పోస్టర్లను విడుదల చేశారు.

తూకాల్లేవ్!

- నేరుగా డీలర్లకు రేషన్ బియ్యం సరఫరా
- బఫర్ పాయింట్ నుంచి వచ్చిన బియ్యాన్ని తూకం వేయని సివిల్ సప్లయిస్ అధికారులు
- తూకంలో లోటుపాట్ల భారం డీలర్‌పైనే
- నిత్యావసరాల పంపిణీలో కోత విధిస్తున్న డీలర్లు
- నష్టపోతున్న కార్డుదారులు



గురువారం బఫర్ పాయింట్ నుంచి వచ్చిన బియ్యం బస్తాలను తూకం వేయకుండా మరో లారీలోకి లోడ్ చేస్తున్న హమాలీలు

ఆలూరు రూరల్: ఆలూరు సివిల్ సప్లై గోదాము సిబ్బంది ఆయా రేషన్ షాపు డీలర్లకు సరఫరా చేసే పీడీఎస్ బియ్యం తూకం వేయకుండానే సరఫరా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల బఫర్ గోదాముల నుంచి లారీల్లో సివిల్ సప్లై గోదాముకు వచ్చిన రేషన్ బియ్యంను ముందుగా దిగుమతి చేసుకోవాలి. అనంతరం డీలర్ సమక్షంలో ఆ షాపునకు కేటాయించిన కోటా ప్రకారం బియ్యం సంచులను తూకం వేసి సరఫరా చేయాలి. కానీ గురువారం ఆలూరు సివిల్ సప్లై గోదాములో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపించింది. బఫర్ గోదాముల నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యం లోడును గోదాము బయటనే ఉంచి హొళగుంద మండలంలోని వివిధ రేషన్ షాపుల డీలర్లు లేకుండానే తూకం వేయకుండా మరో లారీలో లోడ్ చేసి పంపిస్తున్నారు. బియ్యం సంచుల నుంచి తక్కువ తూకం వచ్చినా ఆ లోటు డీలర్ భరించాల్సిందే. దీనిపై డీలర్లు గోదాము నిర్వాహకులను ప్రశ్నించలేకపోతున్నారు. తమకు వచ్చిన నష్టాన్ని భరించేందుకు వారు వినియోగదారులపై మోపుతున్నారు. దీంతో డీలర్లు నిత్యావసరాల పంపిణీలో వినియోగదారులకు కేజీ చొప్పున కోత పెడుతున్నారు. స్థానిక స్టాక్ పాయింట్ పరిధిలోని ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాల్లో 106 రేషన్ షాపుల్లో 48,964 మంది రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా ఆలూరు స్టాక్ పాయింట్ నుంచి రేషన్ డీలర్లకు 8,500 క్వింటాళ్ల బియ్యం, 500 క్వింటాళ్ల కంది బ్యాళ్లు, 500 క్వింటాళ్ల చక్కెరను వినియోగదారులకు పంపిణీ చేసేందుకు సరఫరా అవుతోంది.

నా దృష్టికి రాలేదు

ఆలూరు సివిల్ సప్లై గోదాములో పీడీఎస్ బియ్యం తూకం వేయకుండా రేషన్ షాపులకు పంపిణీ చేస్తున్నారనే విషయం నా దృష్టికి రాలేదు. పీడీఎస్ బియ్యం స్టాక్ పాయింట్‌లో దిగుమతి చేసుకున్న తర్వాత తప్పనిసరిగా డీలర్ల సమక్షంలో తూకం వేసి సరఫరా చేయాలి. విచారణ చేసి గోదాము సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

– నాగ సుధ, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్

సివిల్ సప్లై స్టాక్ పాయింట్ తనిఖీ

ఆలూరు: స్థానిక ఎల్లార్తి రోడ్డు సమీపంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ గోదామును జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్ నాగ సుధ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాము నుంచి నియోజకవర్గంలోని ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద మండలాలు, గ్రామాల రేషన్ డీలర్లకు సరుకులు తూకం వేసి ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. సరుకులు వినియోగదారులకు సక్రమంగా అందేలా చూడాలని తహసీల్దార్ గోవింద్‌ను ఆదేశించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తుగ్గలి : మరమ్మతుల దృష్ట్యా తుగ్గలి, జొన్నగిరి సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మండల ఏఈ మహేశ్వరరెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ త్రీఫేస్ సరఫరా వేళల్లో కొద్దిపాటు మార్పులు ఉంటాయన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం



పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న రామచంద్రయ్య

పత్తికొండ(తుగ్గలి): స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉండిందని సీపీఐ రాష్ట్ర కా ర్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న దేశంలో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నాయకులు రాజాసాహెబ్, గురుదాస్, తిమ్మయ్య, పెద్ద ఈరన్న, కారుమంచి పాల్గొన్నారు.

తుగ్గలిలో..
దోపిడీ లేని సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు నబి రసూల్ అన్నారు. పార్టీ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో గురువారం కడమకుంట్ల, రాంపల్లి, పేండేకల్లు రైల్వే జంక్షన్, రామకొండ, మా రెల్ల, బొందిమడుగులలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ను ఆవిష్కరించి నబిరసూల్, సీనియర్ నాయకులు గురుదాస్ మాట్లాడారు. వెంకటేశ్వర్లు, కాశీనాథ్, ఉమాపతి, హనుమంతు, జయరంగయ్య పాల్గొన్నారు.

కృష్ణగిరి: సీపీఐ వందో ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండలంలోని కటారుకొండ, పులిచెర్ల, బోయబొంతిరాళ్ల, ఎస్‌హెచ్ ఎర్రగుడి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సీపీఐ మండల కార్యదర్శి ఖలీల్‌బాషా, సహాయ కార్యదర్శి రవిమోహన్, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి లెనిన్‌బాబు జెండా ఆవిష్కరించారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల కేంద్రం వెల్దుర్తిలో గురువారం సీపీఐ అవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కార్యదర్శి గిరి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.చిలిపి కృష్ణుడు, వెంకటేశ్వర్లు, అనిల్, మౌలాలి, మధు, సురేష్ పాల్గొన్నారు.

హొళగుంద: సమస్యల పరిష్కారంపై అలుపెరగని పోరాటాలు చేయడం సీపీఐకే సాధ్యమని పార్టీ మండల కార్యదర్శి పెద్యాట మారెప్ప అన్నారు. గురువారం హొళగుందలో పార్టీ అవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్యాట శ్రీరంగ పాల్గొన్నారు.

దేవనకొండ: మండలకేంద్రంలో సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావుల ఆధ్వర్యంలో బస్టాండు మీదుగా సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ పార్టీ జెండా ఆవిష్కరించారు.

ఆస్పరి: మండలంలో సీపీఐ వందో ఆవిర్భావ దినోత్సవ రైతు సంఘం ఆలూరు తాలూకా కార్యదర్శి నాగేంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంజినయ్య, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మద్దికెర: పెంచిన విద్యుత్ బిల్లులు ధరలు తగ్గించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజాపక్షాన పోరాడి ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటాలు చేసి సా, దిస్తామని సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు అన్నా రు. గురువారం సీపీఐ వందవ ఆవిర్భావదినోత్సవ స ందర్భంగా మండలంలోని పెరవలి, బసినేపల్లి గ్రా మాల్లోని ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆలూరు: కార్మికుల హక్కులను సాధించుకోవడానికి అసంఘటిత కార్మిక యూనియన్ల నాయకులు ఐక్యతో ముందుకు కొనసాగాలని బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ తెలిపారు. మండలంలోని మొలగవెల్లి గ్రామంలో సీపీఐ అవిర్భావ వారోత్సవాలలో భాగంగా గురువారం జెండాను సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

వైఎస్సార్‌సీపీ పోరుబాటకు తరలిరండి

- ఎమ్మెల్యే విరూపాక్షి పిలుపు

ఆలూరు రూరల్: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోరుబాట పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే విరూపాక్షి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయ 10.30 గంటలకు ఆలూరు ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ సమీపంలోని విద్యుత్ డీఈఈ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి విద్యుత్ సబ్ డివిజన్ డీఈఈకు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నెలల వ్యవధిలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో కరెంటు బిల్లులు వసూలు చేస్తూ పేదలపై అదనపు భారం మోపారని మండిపడ్డారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నేడు నిరసన

మద్దికెర: రాష్ట్రంలో కరెంట్ చార్జీలు పెంచినందుకు నిరసనగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి ఆదేశాలు మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 9:30 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంపల వెంకటేశ్వ ర్లు గురువారం తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పోరుబాటను జయప్రదం చేయండి

పత్తికొండ(తుగ్గలి) : విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా శుక్రవారం పత్తికొండలో చేపట్టే 'పోరుబాట'ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం ఆమె మాట్లాడుతూ..కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్నెళ్లలోపే చార్జీలను పెంచడం ప్రజలను మోసగించడమేనన్నారు. డిస్కమ్‌ల పేరుతో విద్యుత్ చార్జీలను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూ కూటమి ప్రభుత్వం ప్రజలపై కోట్లాదిరూపాయల భారాన్ని మోపుతోందన్నారు. కరెంటు చార్జీల పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పార్టీ శ్రేణులతో పాటు, ప్రతి ఒక్కరూ సన్నద్ధులై ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతన్న ఆందోళన



మిరప దిగుబడికి టార్పాలిన్లు కప్పిన దృశ్యం



మనేకుర్తిలో ఇటీవల వర్షానికి తడిసి కుళ్లిపోయిన మిరప దిగుబడి

ఆలూరు రూరల్: వాతావరణ పరిస్థితులను ఎదురొడ్డి పండించిన దిగుబడులను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మిర్చి రైతులను తీవ్ర ఆందోళన గురిచేస్తోంది. ముందుగా మిరప పంట సాగు చేసిన రైతులు కోత కోసి పొలంలో ఆరబెట్టారు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి మండలంలోని మనేకుర్తి గ్రామంలో పొలంలో ఆరబోసిన మిర్చి తడిసి పోయింది. రెండు రోజులుగా ముసురు కమ్ముకోవడంతో ఆరబెట్టిన దిగుబడులను కాపాడుకునేందుకు టార్పాలిన్లు కప్పి ఉంచుతున్నారు. దీంతో పంట ఉత్పత్తులకు బూజు వచ్చే ప్రమాదముందని వాపోతున్నారు.

వర్షంతో తీవ్ర నష్టం



మూడు రోజుల క్రితం కురిసిన వర్షంతో పొలంలో ఆరబోసిన మూడు ఎకరాల మిర్చి పంట నీటిలో తడిసి పోయింది. ఎకరాకు రూ.1.50 లక్షలు ఖర్చు చేశాను. మచ్చ రోగం రావడంతో కోత కోసి పంట ఆరబెట్టాను. మళ్లీ తుఫాను హెచ్చరికలతో ఆందోళన నెలకొంది.

– హనుమంతు, మిరప రైతు,మనేకుర్తి

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మిర్చి రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పొలంలో కోసి ఆరబెట్టిన మిర్చి దిగుబడులను తడవకుండా ఉండేదుకు రాసిగా పోసి కింద ఒక టార్పాలిన్, పైన ఒక టార్పాలిన్ కప్పి ఉంచాలి. మిర్చి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి.

– ఇందిర,హార్టికల్చర్ అధికారిణి,ఆలూరు

భూ సమస్యలకు సత్వర పరిష్కారం



కమ్మరచేడులో వినతులను పరిశీలిస్తున్న తహసీల్దార్ గోవింద్ సింగ్



హొళగుందలో తహసీల్దారు సతీష్‌కు అర్జీలు ఇస్తున్న ప్రజలు



వివాదాస్పద భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఇజాజ్ అహమ్మద్

తుగ్గలి : స్థానిక గ్రామ సచివాలయం వద్ద గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రమాదేవి సదస్సుకు హాజరై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం 8మంది రైతులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వో నవీద్ పటేల్ పాల్గొన్నారు.

చిప్పగిరి: గ్రామాల్లో భూముల సమస్యలు పరిష్కరించడానికే గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ ఇజాజ్ అహమ్మద్ తెలిపారు.గురువారం మండలంలోని కాజీపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.వీఆర్ఓ రంగన్న ,సర్వేయర్ నాయక్ పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: మండలంలోని కమ్మరచేడు గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వినతులు వెల్లువెత్తాయి. గ్రామ పరిధిలో 98 మంది భూ సమస్యలు పరిష్కారం కోసం అర్జీలు అందించినట్లు తహసీల్దార్ గోవింద్ సింగ్ తెలిపారు. ఇందులో 54 మంది రైతుల భూములను అడంగల్‌లో ఇనాం భూములుగా చూపిస్తున్నాయని మార్చాలని అర్జీలు అందిచారన్నారు. విస్తీర్ణంలో తేడాలు సరిచేయాలని 44 అర్జీల్లో కోరారు. అర్జీలకు 45 రోజుల్లో పరిషారం చూపుతామని తహసీల్దార్ చెప్పారు. మండల సర్వేయర్ ఆరుణజ్యోతి, వీఆర్వోలు రవి కుమార్,లోకవీర, లింగన్న వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడు అనిల్ రెడ్డి ఉన్నారు.

హొళగుంద: స్థానిక కోట ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నంబరు 287లోని మాన్యం భూములు వేరే దేవుని మాన్యం భూములుగా రికార్డులో నమోదైందని వెంటనే సరి చేయాలని ఆలయ అర్చకుడు పవనాచారి తదితరులు కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించాలని 51మంది రైతులు అర్జీలు ఇచ్చారు. డీటీ నిజాముద్దీన్, ఫారెస్ట్, ఎండోమెంట్ అధికారులు విమల్, నరేంద్ర, వీఆర్ఓలు తిప్పన్న, నాగరాజు, ప్రహ్లాద, దామోదర పాల్గొన్నారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకే సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ తెలిపారు. మండలంలోని నార్లాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ కోటిరెడ్డి, వీఆర్వోలు వాణి, పద్మ పాల్గొన్నారు.

హాలహర్వి: రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యలపై విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని తహసీల్దార్ నజ్మాబాను తెలిపారు. గురువారం మండలంలోని గూళ్యం, జె.హొసళ్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ, ఆర్ఐ మహేష్, మండల సర్వేయర్ మంజుభార్గవి, ఎండోమెంట్ ఆఫీసర్ రవి, వీఆర్వోలు ఈరన్న, రాఘవేంద్రస్వామి పాల్గొన్నారు.

ఉరుకుందలో సుదర్శన హోమం



హోమానికి పూర్ణాహుతి ఇస్తున్న అర్చకులు, భక్తులు

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో గురువారం సుదర్శన హోమాన్ని భక్తుల మధ్య ఘనంగా చేపట్టారు. స్వాతి నక్షత్రంలో సుదర్శన హోమం నిర్వహించడం వల్ల శుభాలు జరుగుతాయని, అందుకే ఈ హోమ కార్యక్రమాన్ని ఉరుకుందలో గత నెల నుంచి ప్రారంభించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి, ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్ తెలిపారు. ఈ హోమంలో పాల్గొనే జంటలకు దేవాలయం వారు రూ.1,500 టికెట్టు నిర్ణయించడంతో చాల మంది భక్తులు తరలివచ్చి స్వామి సన్నిధిలో పూజలు చేసి ఈ హోమం కార్యక్రమంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. హోమంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరుపున శేషవస్త్రం, రవిక, స్వామివారి ఫొటో, దేవస్థానం పేరున్న బ్యాగ్, దేవస్థానం లడ్డు బాక్స్‌లో రెండు లడ్డులను అందజేశారు.

కొనసాగుతున్న ధార్మిక కార్యక్రమాలు

పత్తికొండ(తుగ్గలి) : పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 24న ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు గురువారం కొనసాగాయి. ముందుగా ఆలయ చైర్మన్ అమరావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి ధార్మిక ప్రవచనాలు వినిపించారు. శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్న శ్రీమాన్ రాధా మనోహర్ దాస్‌ను హైందవ పాంచజన్యం బిరుదుతో సన్మానించనున్నట్లు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ కార్యనిర్వాహకులు మల్లు వెంకటరెడి తెలిపారు.

విజయవంతం చేయండి

ఆలూరు: వచ్చే నెల 5,6,7వ తేదీల్లో కాకినాడలో నిర్వహించనున్న యూటీఎఫ్ 17వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో గురువారం పత్తికొండ నుంచి వచ్చిన జీపుజాతలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల సాధానకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. జిల్లా సహాధ్యక్షులు హేమంత్‌కుమార్,జయరాజ్, రాష్ట్ర నాయకులు ఖాశిం, సీపీఎం జిల్లా నాయకులు నారాయణస్వామి, మండల కార్యదర్శి షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తి దర్గాల్లో ప్రత్యేక ఫాతెహాలు



ఫాతెహాల్లో పాల్గొన్న భక్తులు

హొళగుంద: ఎల్లార్తి గ్రామంలో వెలసిన శేక్షావలి, షాషావలి దర్గాలను గురువారం భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కులో భాగంగా కొందరు రాత్రి దర్గా పరిసరాల్లో నిద్రించారు. భక్తులకు దర్గా నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అలాగే హొళగుంద సాయిబన్న, చిణిగితాతా దర్గాల్లో, షిర్డి సాయిబాబా ఆలయాలను దర్శించుకుని పూజలు చేపట్టారు.

పొంచి ఉన్న ప్రమాదం



వందవాగిలిలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న బావి

హొళగుంద: వందవాగిలి గ్రామంలోని వడ్డెర కాలనీలో పురాతన బావి ప్రమాదకరంగా మారింది. బావిని పూడ్చాలని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా నేటికీ చర్యలు తీసుకోలేదు. దశాబ్ద కాలంగా అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్తున్నా ఫలితం లేకపోయిందని వారు వాపోతున్నారు. పాడుబడిన బావి చుట్టు పక్కల నివాసాలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. చెత్త చెదారంతో పాటు దుర్వాసన వెదజల్లుతోందని, ఆడుకునే క్రమంలో పిల్లలు బావిలో పడతారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.